# 79వ పుష్పము

79. ఓం శ్రీ సాయి - సుందర రూపాయ నమః

1) నామ పారాయణ ప్రియుడు

స్వామి సుందరమైన రూపము కలవాడు. "విశ్వాతి సాయి సౌభాగ్య శాలిత్వా త్సుందరః" = ప్రపంచమును మించిన అందముగలవాడు, సుందరుడు, స్వామి దివ్య సగుణ చరిత్రను "సత్యం, శివం, సుందరం" అని వర్ణించారు. సుందరుడుకి అఖండార్థ మున్నది. రామావతారమున యోగులు, ఋషులు శ్రీరాముని మోహించారు. వారు కౌగిలి కోరితే, కృష్ణావతారమున గోపికలై జన్మిస్తారు. మీ కోరిక తీడేరుస్తాను అని అభయమిచ్చాడు శ్రీరాముడు "నిత్యానన్ద లక్ష ణేస్మిన యోగినో రమన్త ఇతి రామః (రమన్తే యోగినో యస్మిన నిత్యానన్దే చిదాత్మని। ఇతి రామ పదేనై తత్పరం బ్రహ్మా భిదీయతే - పద్మపురాణే) = నిత్యానంద స్వరూపుడగు నీతనియందు యోగులు రమింతురు గాన రాముడు లేక "స్వేచ్ఛయా రమణీయం వ పుర్వహవవా దాశరథీ రామః" = స్వేచ్ఛతో రమణీయమైన రూపము దాల్చుచు, దశరథ పుత్రుడుగా జన్మించిన వాడు గావున రామ, ఆ రాముడే యీ సాయిరాం. ఇది అంతర సౌందర్యము. భక్తులు భజనలో "సుందర వదనె సుగుణ మనోహరి" యని, "సుందర సాయి, సుందర శ్యామ్ అనుపమ సుందరుడని" వర్ణించారు. ఇంత ఏల స్వామి జగన్మనోహరుడు. జగత్తును మోహింపచేయు చున్నాడు. అటువంటి దివ్య సుందర విగ్రహ రూపు నికి సాటిలేని సుందర రూపునికి నమస్కారము.

2) కవీశ్వరుడైన వాణీస్వరూపుడు - మనోభావాలు

ప॥ మనసులోనున్న భావంబు మంచిదైన।
కలిగి తీరును ఫలసిద్ధి కార్యమందు।
మనసులోనున్న భావంబు మలినమైన।
ఫలముకూడ నారీతి మలిన మగును॥

ఉ॥ మనోహి ద్వివిధం ప్రోక్తం శుద్ధంచా శుద్ధమేవచ।
అశుద్ధం కామ సంకల్పమ్ శుద్ధం కామ వివర్జితమ్ (అ.బి.ఉ-1)

దివ్య అద్వైత దర్శనము (Cont.):

ఉ॥ 1) తమాత్మాస్థంయేను పశ్యంతి ధీరాస్తేషాం సుఖం శాశ్వతమ్ నేతరేషాం॥

తా॥ తనకంటె అల్పుడును, అధికుడును, తనతో సమానముగా గలవాడును, మరొక్కరు లేనివాడును, సర్వ జగత్తు స్వాధీనముగా గలవాడును, సర్వభూతములకు అంతరాత్మ స్వరూపుడును అగు ఏ ఆత్మ, శుద్ధ విజ్ఞాన ఘన రూపుని అనేక విధములుగా గలవానినిగా చేయుచున్నాడో, ఏ విద్వాంసులు స్వశరీర హృదయాకాశాంతర్గతమగు బుద్ధి గుహయందున్న ఆ యాత్మను చూచుచున్నారో, వారికే శాశ్వతమైన సుఖము. ఇతరులకు అట్టి సుఖము లేదు.

2) నిత్యో నిత్యోనాం చేతనశ్చేత నానా మేకో బహూనాం యో
విదధాతి కామావ ॥ (కఠ.ఉ.2-2-12-13)

తా॥ ఒక్కడగు ఏ పరమేశ్వరుడు అనేకులకు వారి వారి కర్మలకు తగిన ఫలములను యిచ్చుచున్నాడో, ఆ పరమే శ్వరుడు అవినాశులైన వాని లోపల నిత్యమై నటువంటి వాడు. చైతన్యము గల బ్రహ్మాదిస్తంబ పర్యంతము గల ప్రాణుల లోపల చేతన స్వరూపుడు. ఆత్మయనగా స్వశరీర హృదయాకాశాంతరస్థ గుహయందు అభివ్యక్తము గలది. ఆ యాత్మను ఏ విద్వాంసులు చూచుచున్నారో, అట్టివారికే నిత్యమైన శాంతి సుఖము, తద్భిన్నులయిన వారికి అట్టి శాశ్వ తమైన శాంతి సుఖము లేదు.

1) "బ్రహ్మావా ఇదమగ్ర ఆసీదేకం సన్నవ్య భవత్" (బృ.ఉ. 1-1-10)

తా॥ ఈ సమస్తము పరబ్రహ్మ జ్ఞానముకంటె, పూర్వము పరబ్రహ్మముగానే ఉండెను. ఆ పరబ్రహ్మము నేను పర

బహ్మము నైతినని తన్నే తెలిసికొనెను. అప్పడు అజ్ఞానాధ్యారోపణము యొక్క నివృత్తియే పరబ్రహ్మము. (అది నేనైతినని తన్ను తెలిసికొనుట). అట్లు తెలిసికొనుట వలన ఆ పరబ్రహ్మము సర్వ స్వరూపము ఆయెను.

2) "నాన్యతోస్తి ద్రష్టా" (బృ.ఉ. 3-7-22)

తా॥ ఏ కారణము వలన పృథివ్యాది దేవతలు తమ్ము నియమించుచు, తమ యందున్నటువంటి అంతర్యామి స్వరూపమును తెలిసికొనలేవో, ఆ అంతర్యామి స్వరూపమైన ఆత్మ, నేత్రము యొక్క రూపమునకు కనబడనిదై, చూచునదియును, నేత్రమునకు సమీపమగుట వలన దృక్స్వరూపమై యున్నది. చెవికి వినబడనిదై వినునదియును, మన సంకల్పమునకు గోచరము కానిదై సంకల్పించునదియును, నిశ్చయమునకు విషయము కానిదై నిశ్చయించున దియును అగుచున్నది. ఈ అంతర్యామి స్వరూపముకంటె వేరైన శ్రోత ద్రష్టా, మన్తా విజ్ఞాతా లేదు. ఈ పరమాత్మయగు అంతర్యామి స్వరూపముకంటె ఇతరమైనది లేదు. ఎందుకనగా ఇతరమైనవన్నీ నశిస్తాయి. అంతర్యామి నశించదు.

ఆత్మపూజ శంకర కృతము

శ్లో॥ అఖండ సచ్చితానందే। నిర్వికల్పైః రూపిణి
స్థితే అద్వితాయ భావేస్మివ। కథం పూజే విధీయతే। (1)
శ్లో॥ పూర్ణస్యా వాహనం కృత్వా। సర్వాధారస్య చాసదమ్।
స్వచ్ఛస్య పాద్య మర్ఘ్యంచ। శుద్ధస్యాచమనం కృత ॥ (2)
శ్లో॥ నిర్మలస్య కుతః స్నానం। వస్త్ర విశతోదరస్యచ।
అగోత్రస్య త్వ వర్ణస్య। కుతస్తస్యోపవీతనం ॥ (3)
శ్లో॥ నిర్లేపస్య కుతో గంధః। పుష్పం నిర్వాసపస్యచ
నిర్విశేషశ్చ కా భాషా। కోలజ్కా నిరాకృతే ॥ (4)
శ్లో॥ నిరంజనస్య కింధూపై। ర్దీపైర్వా సర్వ సాక్షిణః।
నిజానన్దక తృప్తస్య। నైవేద్యం కిం భావేదిహ ॥ (5)
శ్లో॥ విశ్వానన్ద యితుస్తస్య। కిం తాంబూలనం ప్రకల్ప్యతే।
స్వయం ప్రకాశ చిద్రూపో। యోసా వర్కాది భాసకః ॥ (6)
శ్లో॥ ప్రదక్షిణా హ్యనన్తత్య। హృదయస్య కుతో నతిః
కేన వాక్యైక వేదస్య। కుతః స్తోత్రం విధీయతే ॥ (7)
శ్లో॥ స్వయం ప్రకాశమానస్య। కుతో నిరాజనం విభోఃెా।
అంతర్బహిశ్చ పూర్ణశ్చ। కథం ముద్వాసనం భవేత్ ॥ (8)
శ్లో॥ ఏవమేవ పరాపూజా। సర్వావస్తాను సర్వదా।
ఏక బుద్ధ్యాతు దేవేశ। విధే మబ్రహ్మవిత్తమై ॥ (9)
శ్లో॥ దేహో దేవాలయం ప్రోక్తో। జీవో దేవ సనాతనః।
త్యజే నజ్ఞాన నిర్మాల్యం। సోహం భావేన పూజయేత్ ॥ (10)

3) సకలతత్త్వ బోధకుడు - భగవంతుడు సాయి ఐశ్వర్యము

భగవంతుని ఐశ్వర్యానికి మీరంతా వారసులే. ఆ ఐశ్వర్య మేమిటి? సాయి ఐశ్వర్యమేమన్న స్వార్థరహిత, నిత్య నిర్మల ప్రేమయే. నిజము, నిజము. ఈ భవనమలు, ఈ మందిరములు సాయి ఐశ్వర్యములు కావు. నిర్మల నిస్వార్థ ప్రేమ మాత్రమే సాయి ఐశ్వర్యము. ఆ ప్రేమను మీరు అందుకొని, జగత్తులో చాటడమే మీ కర్తవ్యము. సర్వాంతర్యామి యైన, సర్వజ్ఞుడైన భగవంతునికి మీరు అర్పితం చేసేది ఏమిటి? కేవలము భ్రాంతి మాత్రమే బ్రహ్మాండమంతయు ప్రబలి యున్నది. భగవంతునికి ఆలయము అమర్చగలమా? కోటి సూర్యుతో ప్రకాశిస్తున్న భగవంతునికి దీపము ఎవ్వరు పెట్ట

గలరు? సర్వ జీవులలో సంచరించే స్వామికి ఏ పేరని పెట్టగలము? మానవ జీవిత ధన్యత కోసమే ఇవన్నియూ. కాని భగవంతునికి ఒక నామము, ఒక రూపము, ఒక పేరు ఎక్కడున్నది? "సర్వతః పాణి పాదం" ఏ రూపముతో ఏ భావముతో, ఏ హృదయంతో, ఏ వాంఛలతో ఆరాధిస్తే ఆ రూప నామాలతో భగవంతుని గుర్తించ వీలు అవుతుంది.

4) సర్వజ్ఞుడు - శ్వేతాశ్వతరోపనిషత్తు (3-16)

ఉ॥ సర్వతః పాణిపాదం తత్సర్వతోక్షి శిరో ముఖం ।
సర్వతశ్శ్రుతి మల్లోకే । సర్వ మావృత్య తిష్ఠతి ॥

తా॥ ఎల్లెడలా చేతులు, కాళ్ళు పాదాలు కలది. తలలు, ముఖాలతో ఎల్లెడలా చెవులు గలిగి, అది (పరమేశ్వరుడు) ఈ విశ్వంలో అంతటను, అన్నిటిని వ్యాపించి యున్నది.

ఉ॥ ఈశావాస్య మిదం సర్వం యత్కించి జగత్యాం జగత్ ॥ (ఈ.ఉ.1)

తా॥ ఈ జగత్తులో యున్న యేయే పదార్థములు యున్నవో, ఆ పదార్థము లన్నియు పరమాత్మనే ఆవరింపబడి యున్నవి. అనగా ఒక్కొక్క దానియందును అతడున్నాడు. అతడు లేనిది ఏదియు లేదు.

ఉ॥ హృత్పుండరీక మధ్యేతు । భావయే పరమేశ్వరమ్ ।
సాక్షిణం బుద్ధివృత్తస్య । పరమ ప్రేమ గోచరమ్ ॥ (మై.ఉ.)

తా॥ పరమ ప్రేమ, నిస్స్వార్థ, నిత్య నిర్మల ప్రేమ, అనన్య ప్రేమ పరంధాముని అందుకునే ప్రేమకు (భగవంతుడు ప్రేమ స్వరూపుడు). ఆ పరమ ప్రేమకు మాత్రమే గోచరిస్తాడు.

## నారాయణోపనిషత్తు

ఉ॥ నారాయణ ఏ వేదం సర్వం । యద్భూతం యచ్చ భవ్యం ।
నిష్కళంకో, నిరంజనో, నిర్వికల్పో నిరాఖ్యాతః శుద్ధో దేవ ఏకో
నారాయణః న ద్వితీయోస్తి కశ్చిత్ । య ఏవం వేద స విష్ణు
రేవ భవతి, సవిష్ణురేవ భవతి ॥

భ.గీ. దివి సూర్య సహస్రస్య । భవేద్యుగపదుద్ధితా ।
యది భా స్సదృశీసా । స్యాద్భాసస్తస్య మహాత్మనః ॥ (11-11)

తా॥ వెయ్యి సూర్యులు ఒక్కసారి ప్రకాశిస్తే ఎంత ప్రకాశము? భగవంతుని ప్రకాశం అంతే.

ఉ॥ తమేవ భాంత మనుభాతి సర్వం
తస్యభాసా సర్వమిదం విభాతి ॥ (కఠో. 2-2-15)

తా॥ సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, మెరుపులు, అగ్ని, ప్రపంచము భగవంతుని ప్రకాశమును అనుసరించే ప్రకాశిస్తున్నాయి.

5) ప్రేమ స్వరూపుడు

"పండులా వుండు, చేదుగాయున్నదాని తోలును తీసి పారవెయ్యి. లోపలి తియ్యటి రసాన్ని త్రాగి అనుభవించు - అరిషడ్వర్గాలు అనే తోలును తీసిన తరువాత మిగిలేది నేనే. తియ్యటి రసమే నేనన్న ప్రేమరూపుడను త్రాగి అనుభ వించు" (స్వామి).

దివ్యలీల : ఇంద్రాణీదేవికి స్వామి పుట్టిన రోజుకు రావాలని లేదు. కాని ఏదో ఆదుర్దాతో యున్నది. రోజు దగ్గర పడు తోంది. వర్నేరు కంపెనీ వారు ఫోను చేసారు. టిక్కెట్టు కొన్నామని ఇండియాకు వెళ్లి ఫిలిము తీసేటందులకు స్వామి అనుమతి తీసుకు రమ్మని, ఆమె చాలా సంతోషించింది. పర్మిటుతో స్వామి జన్మోత్సవమును తిలకించింది. స్వామి లాకెటు యిచ్చారు. తిరిగి వచ్చి వర్నేరు బ్రదర్సును కలుసుకోగా వారు టిక్కెట్టు కొనలేదనియు, అసలు సాయిబాబా

అంటే తమకు తెలియదనియు చెప్పారు, అంతా స్వామిలీల.

దివ్యచికిత్స : బాపట్ల ఎడ్వకేటు సీతారామయ్య చర్మవ్యాధితో బాధపడుతున్నాడు. మందుల వలన లాభం లేక పోయింది. ఆయన భార్య స్వామికి అన్ని విషయాలు నివేదించింది. స్వామి ఆశీర్వదించారు. తరువాత యిదివరకు వాడిన మందులే వాడితే త్వరలో చర్మవ్యాధి అంతా నయము అయింది. ఇది స్వామి ఆశీస్సులతో తర్వాత జరిగింది.

దివ్యగాథ : శ్రీ కృష్ణుడు దుర్యోధనుని పిలచి రాజ్యంలో ఒక్క మంచివానిని తెమ్మన్నాడు. ఒక్కడు దొరకలేదు. ధర్మ రాజును ఒక దుర్మార్గుడుని పట్టుకు రమ్మన్నాడు, ఒక్కడు దొరకలేదు. "యద్భావం తద్భవతి" అన్నాడు కృష్ణుడు. అది మన దృష్టినిబట్టి వుంటుంది అన్నాడు భగవంతుడు.

6) సర్వజన ప్రియుడు - మధుర క్షణాలు
(శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు)

నేను, మా కుటుంబముతో స్వామిని దర్శించాను. స్వామి అన్నారు. "ఆయన ఎటువంటి వాడంటే ట్యాంకులో నీళ్ళు వున్నాయా, లేవా అని చూడకుండానే పంపులన్నీ వదులుతాడు. ఈ సమాజము నాదే అంటాడు. అంతా మనవాళ్ళే అంటాడు. ఏమి పరవాలేదు. నా అనుగ్రహం వుంది. డైరక్టుగా రివరు (నది) నుంచి కన్నెక్టు చేసే వాడిని నేనేగా?" అని స్వామి నవ్వారు. ఈ మాటల వెనుకనున్న భావము, ఆప్యాయత, మమకారం, వాత్సల్యం నన్ను పరమానందభరితునిగా చేసింది. ఇవి నిజంగా నా జీవితంలో మరువలేని మధుర క్షణాలు. నేను పెద్దలను, మహానుభావులను గౌరవిస్తాను, సందర్శించాను. నేను నిజంగా పేదవాడిని. నావల్ల స్వామికి కలిగే ప్రయోజనం ఏమీలేదు. ఎందరో కోటీశ్వరులు స్వామి అనుగ్రహం కోసం నెలల తరబడి వేచియుంటారు - వారిమీద కలుగని అనుగ్రహం నా మీద కలిగింది స్వామికి. శ్రీవాణి (మాసపత్రిక) యింకా సామర్థంగా నడపటానికి తగు సామర్థ్యం కలుగజేయమని స్వామిని వేడు కుంటాను. వారి పవిత్రమైన ఆశీస్సులు అందజేయమని ప్రార్థించుచున్నాను.

7) స్తుతి ప్రియుడు - దివ్య భజన

మానస భజరే గురుచరణం ।
సాయీ చరణం ప్రణమామ్యహం
(సత్య) సాయీచరణం । ప్రణమామ్యహం ॥మా॥
నిర్మల హృదయ విరాజిత చరణం ।
సర్వచరాచర వ్యాపక చరణం ।
భవసాగర ఉద్ధారక చరణం ।
సాయీచరణం ప్రణమామ్యహం
(సత్య) సాయీ చరణం ప్రణమామ్యహం ॥మా॥

దివ్యజ్ఞాన యోగము (Cont.) : ఈ విషయాన్ని గూర్చి నారదుడు రాజసూయ యాగ సందర్భమున ధర్మరాజుకు చెప్పాడు. అది చెప్పతాను విను. ఆ యాగములో శిశుపాలుడు హరిని నిందించ, హరి తన చక్రముచేత వాని తలకా య ద్రుంపగా శిశుపాలుని తేజోరూపము వచ్చి కృష్ణునిలో చేరింది. ధర్మరాజునకు ఆశ్చర్యం వేసింది. అప్పడు సభలో యున్న నారదుని అడిగాడు. "చిన్నప్పటి నుంచి కృష్ణుని పేరు విని సహించడు శిశుపాలుడు, అట్టివాడు హతడైనప్పడు ఏ ప్రభావము చేత కృష్ణుని చేరాడు"? నారదుడు ఇట్ల జవాబు చెప్పాడు - "దూషణ, భూషణ, తిరస్కారములు శరీర మునకుగాని, పరమాత్మకు లేవు. శరీర అభిమానం వుంటే ఒకరు తిట్టిన తిట్లు హింసగా తోస్తుంది. నేను నాదియను అహంకార మమకారములు, వైషమ్యము, భూతములకు, శరీరములయందు సంభవించును, అభిమానము బంధము నిరభిమానుడై వధించినను అది పరము కాదు. కర్తృత్వము లేనివానికి హింసయు సిద్ధింపదు, సర్వభూతాత్మకుడైన ఈశ్వరునికి వైషమ్యము లేదు" అని నారదుడు చెప్పెను.

8) వేదాంతవేద్యుడు - సార్ధాంతిక పుల్లింగ స్వరూప వాక్యములు

1) న ఏషోకలోఅమృతః ॥

2) యత్రనాన్య త్పశ్యతి నానచ్ఛృణోతి నాన్య ద్విజానాతి స భూమా ।

3) రస ఘున ఏ వైవం ॥

4) వా అరే అయమాత్మానం తరోబాహ్యః కృత్ష్నః ప్రజ్ఞాన ఘనం ఏవ ॥

5) స ఏష నేతి నేత్యాత్మా ॥

6) అగృహ్యో నహి గృహ్యతేశీర్యో వశీర్యతే సంగో నహిసజ్జతే సితో
సవ్యధతే!!

7) నాంతః ప్రజ్ఞం న బహిప్రజ్ఞం నో భయతః ప్రజ్ఞం ప్రజ్ఞాన గనం న ప్రజ్ఞం నా ప్రజ్ఞమదృశ్య మవ్యవహార్యమ
గాహ్యమ లక్షణ మచింత్య మన్యపదేశ్య మైకాత్మ్య ప్రత్యయసారం ప్రపంచపశమమ్ శాంతం శివమద్వైతం
చతుర్థం మన్యంతే స ఆత్మా సవిజ్ఞేయ!

8) అమాత్ర చతుర్ధో వ్యవహార్యః ప్రపంచోపశమ శివో అద్వైతః ॥

**ఓం తత్సత్**